# సంతోషం

శ్రీమతి ఇమ్మానేని చంద్రకాంతామణిగారు.

"అమ్మా! అమ్మా! నాన్నగారూ! నాన్నగారూ!"

(పరుగునవస్తూ) "యేమిటే? అట్లాపిలుస్తున్నావు?"

"వచ్చిందే। వచ్చిందే!"

"యేమిటే రాధా!"

"యేమిటే చెల్లీ!"

"అక్కయ్యా! నువ్వొ వచ్చావే? అబ్బ! యెన్నాళ్లకు వచ్చిందే!"

"యేమిటేఅదీ? చెప్పూ।"

"అబ్బా! అబ్బా! బలేసంతోషంగావుందే!"

"యేమిటే! చెప్పకుండా అట్లా గంతులు వేస్తున్నావు? త్వరగాచెప్పు, అవతల అన్నం వుడికిపోతూవుంది."

"ఉండవే అమ్మా।"

"రాధా! యేమిటమ్మా. అదీ! చెప్పూ! పోస్టువచ్చినట్టుందే. యేదీ చూడనియ్యి!"

"ఉంవండి, నాన్నగారూ! నేనిచ్చేది చూడందేమీాకు పోస్టుచేతికివ్వను, అబ్బ! వుంకవే అక్కయ్యా! చేతిలోది లాక్కుంటున్నావు..ఆ..ఆ.."

"గృహలక్ష్మి పత్రికండీ నాన్నాగారూ!"

(యిద్దరూ ఒకేసారి) "గృహలక్ష్మి పత్రికా! అబ్బ। యెన్నాళ్లకు?"

"అక్కయ్యా! నేనుముందు చూస్తానుతేవే!"

"వుండవే రాధా! నన్ను ముందుచూడనీ!"

"అన్నం ఒమిడి ముద్దైపోతుంది; నాచేతికొక్కసారివ్వవే శారదా! నేను ముందుచూచి యిచ్చేస్తా!"

"యెవ్వరికీలేదు, నేను ముందుచూచి యిస్తానివ్వండి."

"నేను నాన్నగారిదగ్గర నిల్చొనిచూస్తా."

"నేనీప్రక్క నిలబడిచూస్తా."

"పోండి, మీఅమ్మలాక్కుంది నాచేతిలోది. మడి అంతా యేమై పోయిందో?"

"వుండండీ! మళ్లీ ఒక చెంబెడునీళ్లు పోసుకుంటేసరి, మడికేం; ముందు పుస్తకం చూడనిద్దురూ!"

"గృహలక్ష్మి పత్రిక అయినందుకు గృహలక్ష్మి పంతమే నెగ్గింది. రాధా! అపోష్టు యిల్లాయిచ్చు, యింతలో పోష్టుఅయినా చూస్తాను..... యిది నీవుత్తరం శారదా! అల్లుడు వ్రాసినట్లుంది"

"నాన్నగారూ! అన్నయ్యదగ్గర్నుండి కూడా వచ్చినట్టుందండీ జాబు."

"రాధా! మీఅమ్మనుపిలువు..... యిదిగో! చూడు, పూర్ణా! నాకు ప్రమోషను వచ్చినట్లు ఆర్డరు వచ్చింది."

"మీ అల్లుడికి ఇన్‌స్పెక్టరు పని అయిందటండీ నాన్నగారూ?"

"నాన్నగారూ! అన్నయ్యను అమెరికాకు పంపడానికి సెలెక్టుచేశారట. ప్యాసుపోర్టున్నూ వచ్చేసిందట."

"అన్నిశుభవార్తలూ ఒక్కసారివచ్చాయే! చిత్రంగావుంది సుమండీ."

"యిదంతా గృహలక్ష్మి పత్రిక మనింటికి వచ్చిన సమయపు ఫలితము."

"ఔను, నిజంగానే నాన్నగారూ!"

"అవును నాన్నగారూ!"

"సందేహం లేదండీ!"

"అట్లయితే యివేళ యేదైనా సంతోషచిహ్నంగా చేయండి."

"శారదా! ఆలోచించవే!"

"నీవు చెప్పవే రాధా!"

"మీరు చెప్పండీ నాన్నగారూ!"

"గృహలక్ష్మికి మాయింట్లో హారతిస్తామని నలుగుర్నీ పిలచి, పండ్లు, తాంబూలం పంచిపెట్టండి."

"బాగుంది!"

"చాలా బాగుంది!!"

"తథాస్తు!!!"